ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 21.04.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఇంటింటికి కుళాయి నీరు, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ప్రతి గ్రామానికి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు అందుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
2. రాష్ట్రంలో వాణిజ్యహిత పర్యావరణం కింద విధాన సుస్థిరత, అత్యంత సులభతర వాణిజ్యం, ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలను తమ ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. మూడు రోజుల రైతు మహోత్సవ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ లో ఈరోజు ప్రారంభించారు.
4. రాష్ట్రంలో ములుగు, భద్రాద్రి తదితర అనేక జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన వర్షం కురియవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

PM – DAY

బిజెపి ప్రభుత్వం గత పదేళ్లలో గణనీయమైన మార్పు తెచ్చి, చెప్పుకోదగ్గ రీతిలో సమగ్ర అభివృద్ధి సాధించి, ముందుకు వెళుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఇంటింటికి కుళాయి నీరు, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ప్రతి వర్తకుడికి ఆర్థిక సహాయం, ప్రతి గ్రామానికి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు అందుతున్నాయని వివరించారు. ఈరోజు 17వ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ప్రధానమంత్రి కొత్త ఢిల్లీలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ... నిజమైన ప్రగతి, పెద్ద ఎత్తున సమర్ధవంతమైన ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. యువత, రైతులు, మహిళల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి వేగంగా కృషి చేయాల్సిన అవసరం వుందని నరేంద్రమోది చెపుతూ....

(సౌండ్ బైట్)

పరిపాలన, పారదర్శకత, నూతన ఆవిష్కరణల్లో మన దేశం తనదైన నూతన అధ్యాయాన్ని లిఖించిందని అన్నారు. ఈ సందర్భంగా నరేంద్రమోది పలువురికి ప్రజా పరిపాలనలో ఉత్తమ సేవల అవార్డులను అందజేశారు. జిల్లాలు, ఆకాంక్ష బ్లాకుల కార్యక్రమం సమగ్రాభివృద్ధి, నూతన ఆవిష్కరణ విభాగాల్లో ఉన్నతాధికారులకు ఈ అవార్డులను అందజేశారు. ఒక ఇ-బుక్ ను ఆవిష్కరించారు. కాగా, అదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ బ్లాక్ సాధించిన విజయానికి గాను నీతి ఆయోగ్ ఆకాంక్ష బ్లాక్ అవార్డును జిల్లా కలెక్టర్ రాజర్షి షా – ప్రధానమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.

NSD/PTC

PAVILION

రాష్ట్రంలో వాణిజ్యహిత పర్యావరణం కింద విధాన సుస్థిరత, అత్యంత సులభతర వాణిజ్యం, ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలను తమ ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జపాన్ లో ఒసాకా ఎక్స్ పోలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ఇండియా పెవిలియన్ లో తెలంగాణ జోన్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ... ప్రపంచంలో

అత్యంత ప్రతిష్టాత్మకమైన ఒసాకా ఎక్స్ పోలో పాల్గొన్న మొదటి భారత రాష్ట్రం తెలంగాణ అయ్యిందని అన్నారు. తెలంగాణ పెవిలియన్ లో రాష్ట్ర ఉన్నత సాంస్కృతిక వారసత్వం ప్రదర్శితమవుతుందని, అలాగే రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి దృశ్య చిత్రం, పర్యాటక రంగ ఆకర్షణ కనిపిస్తోందని అధికార ప్రకటనలో తెలిపారు. జపాన్ తో సుదీర్ఘకాలంగా వున్న మైత్రి బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు తెలంగాణ బృందం ఆ దేశంలో పర్యటిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. కాగా, రాష్ట్ర బలాబలాలను వివరిస్తూ, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తమ ప్రభుత్వం ఏక గవాక్ష ఆమోదాలు, తిరుగులేని ప్రోత్సాహకాలను అందిస్తోందని చెప్పారు.

PN

RYTHU MAHOTSAV

మూడు రోజుల రైతు మహోత్సవ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు నిజామాబాద్ లో ప్రారంభించారు. ఆయన వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి వున్నారు. నిజామాబాద్ లో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఈ వ్యవసాయ ప్రదర్శనలో వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు, అధిక దిగుబడినిచ్చే పంట వంగడాలు, మేలు జాతి పశువులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో 150కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించే ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సేంద్రీయ పద్ధతులను రైతులు అలవర్చుకోవడానికి ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఇప్పటికే 33 వేల కోట్ల రూపాయలను రైతులకు పంపిణీ చేసినట్టు మంత్రి చెబుతూ... (సౌండ్ బైట్)

PTC / MNC

ADD POPE FRANCIS

క్యాథలిక్ మత పీఠాధిపతి పోప్ ఫ్రాన్సిస్ సుదీర్ఘ అనారోగ్యంతో ఈరోజు మరణించారు. ఆయన వయసు 88 సంవత్సరాలు. గత పన్నెండేళ్ల నుంచి ఆయన పలు ఆరోగ్య సమస్యలతో బాధపడి, తుది శ్వాస విడిచారు. నిరుపేదల ప్రతిధ్వనిగా పేరుగాంచిన పోప్ ఫ్రాన్సిస్ కాథలిక్ చర్చ్ స్వరూప స్వభావాలను  పున: రూపకల్పన చేశారు. క్యాథలిక్ చర్చ్ చరిత్రలో అత్యధిక కాలం పీఠాధిపతిగా కొనసాగిన వారిలో పోప్ ఫ్రాన్సిస్ ఒకరు.

NSD

POPE FRANCIS

క్యాథలిక్ మత పీఠాధిపతి పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోది ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమందికి కరుణ, మానవత్వం బోధించి ఆధ్యాత్మిక ధైర్యాన్ని కల్పించినందుకు పోప్ ఎల్లకాలం గుర్తుండిపోతారని నరేంద్రమోది సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.

NSD/PN

RESULTS

తెలంగాణ ఇంటర్ పరీక్షల ఫలితాలను రేపు విడుదల చేస్తారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణా ఆదిత్య, సీనియర్ అధికారుల సమక్షంలో - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ – ఈ ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు ఒక అధికార ప్రకటనలో తెలిపింది.

PN

KISHAN REDDY

ఎమ్.ఐ.ఎమ్ పార్టీతో కుమ్మక్కై కాంగ్రెస్, బిఆర్ఎస్ లు ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నాయని, ఎమ్.ఎల్.సి ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు ఎమ్.ఎల్.సి ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా ఆయన హైదరాబాద్ పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వంలో వున్న కాంగ్రెస్, రాష్ట్ర అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షంగా వున్న బి.ఆర్.ఎస్ – ఎమ్.ఐ.ఎమ్ కు అండగా నిలబడే లక్ష్యంతో  శాసన మండలి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని విమర్శించారు.

MSL

బీజేపీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎక్కడా మైనారిటీల పై వివక్ష చూపలేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఈ రోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... NDA ప్రభుత్వం లో మైనార్టీలకు సంక్షేమ పథకాల్లో లబ్ధి జరిగిందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా మైనార్టీలకు అన్యాయం జరగలేదని స్పష్టం చేశారు. మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని MIM అధినేత అసదుద్దీన్ ఒవైసీ అనేక వేదికల మీద ప్రస్తావించడం పై ఆయన స్పందిస్తూ  ముస్లింల సంక్షేమం కోసం పని చేయని  MIM నేతలు, మజ్లీస్ సంకుచిత రాజకీయాల వల్ల ముస్లింల్లో నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగిపోయిందని విమర్శించారు.

పిఎన్

RAHUL LETTER

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థి స్వర్గీయ రోహిత్ వేముల, ఇంకా లక్షలాదిమంది దళితులు, పీడిత జాతులు ఎదుర్కొన్న కష్టాలను రూపుమాపేందుకు

రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రికి రాసిన లేఖలో రాహుల్ గాంధీ – డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పాఠశాలలో అంటరానితనాన్ని అనుభవించారని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక వర్గాల వారు రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. 2016 జనవరిలో విద్యార్థిగా హైదరాబాద్ యూనివర్సిటీలో చదువుతున్న రోహిత్ వేముల అంటరానితనాన్ని ఎదుర్కొని ఆత్మహత్య చేసుకున్న సంగతి తెల్సిందే. అతని మరణంతో విశ్వవిద్యాలయం విద్యార్థులు నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో చేసిన డిమాండ్లలో ఈ చట్టం ఒకటిగా వుంది.

PN

WEATHER

రాష్ట్రంలో ములుగు, భద్రాద్రి తదితర అనేక జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన వర్షం కురియవచ్చు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఇదే పరిస్థితి కొనసాగవచ్చని వాతావరణ శాఖ తెలియజేసింది. వచ్చే మూడు రోజుల్లో తెలంగాణాలో ఉష్ణోగ్రత రెండు నుంచి మూడు డిగ్రీలు పెరగవచ్చు. కాగా, గత 24 గంటల్లో రంగారెడ్డి జిల్లాలో వడగళ్ల వాన కురిసిందని వార్తలను బట్టి తెలుస్తోంది. నిన్న అదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

PN

IPL

ఐపిఎల్ క్రికెట్ లో ఈ సాయంత్రం కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

NSD

**<u>POPE FRANCIS :</u>** Prime Minister Narendra Modi has expressed grief over the demise of His Holiness Pope Francis and conveyed condolences to the global catholic community. In a social media post, Modi said, Pope Francis will always be remembered as a beacon of compassion, humility and spiritual courage by millions across the world. Chief Minister Revanth Reddy expressed profound shock and sorrow over the demise of His Holiness Pope Francis, the esteemed head of the Roman Catholic Church and sovereign of Vatican city. He paid rich tributes to the Pope. NSD/PN 8

**<u>IPL:</u>** In IPL T20 Cricket, Kolkata Knight Riders will lock horns with Gujarat Titans at the Eden Garden in Kolkata this evening. The match will begin at 7:30 pm. With five wins in seven matches, Gujarat, holds top position in the points table with 10 points. Kolkata, meanwhile, have pocketed three wins and four losses to spot at seventh place in the points table. Hosts Mumbai Indians defeated Chennai Super Kings by 9 wickets at Wankhede Stadium last night. NSD 6

**<u>PM - DAY</u>** :Prime Minister Narendra Modi today asserted that India has moved beyond incremental change to witness impactful transformation in the last ten years as the government is ensuring holistic development in the country. He said holistic development include clean water to every household, quality education to every child, financial access to every entrepreneur and benefits of the digital economy to every village. Modi stated this while addressing Civil Servants on the occasion of 17th Civil Services Day in New Delhi. He said the real progress is about large-scale and meaningful impact. The Prime Minister underlined the need for extraordinary speed to fulfill aspirations of youth, farmers and women in the country saying their dreams are soaring to unprecedented heights. **[ SB - PM Modi ]** Modi added that India is setting new benchmarks in governance, transparency and innovation. On the occasion, Modi conferred the Prime Minister’s Awards for Excellence in Public Administration in the categories of Holistic Development of Districts, Aspirational Blocks Programme, and Innovation to civil servants. He also released two eBooks during the event. Adilabad District Collector Rajarshi Shah received

Prime Minister Excellence Award for Narnoor block under NITI Aayog's Aspirational Block Programme in the district. NSD/PTC/ADB 17

**RAHUL-LETTER:** Senior Congress leader and Leader of Opposition in Parliament Rahul Gandhi urged Chief Minister Revanth Reddy to enact Rohith Vemula Act 'so that no child of India has to face what Dr. B.R. Ambedkar, Rohith Vemula and a million others have had to endure'. In a letter addressed to Chief Minister, the former Congress president cited caste-based discrimination experienced by Dr. B.R. Ambedkar at school and said various sections in the two Telugu States have been demanding enactment of the Act after Rohith Vemula, a Dalit scholar at University of Hyderabad, ended his life in January 2016. It was one of the key demands during protest held by the University's students after Rohith's death. PN 9

**WEATHER:** Thunderstorm accompanied with lightning and gusty winds is likely to occur at isolated places in Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvangiri, Rangareddy, Hyderabad, Medchal Malkajigiri districts of Telangana during the next 24 hours. Meteorological Centre in its daily weather report said that the same situation is likely to prevail in Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Nagarkurnool, Narayanpet, Jogulamba Gadwal districts of the State tomorrow. Maximum temperatures are likely to rise gradually by 2-3 degrees celsius in Telangana during the next three days. As per media reports, hailstorm occurred at isolated places in Rangareddy district of the state during the last 24 hours. The highest maximum temperature of 43.5 degrees celsius was recorded at Adilabad yesterday, the report added. PN12

**KISHAN REDDY:** Union Minister and BJP State President Kishan Reddy accused both parties of betraying democratic principles by aligning with the All India Majlis-e-Ittehad-ul-Muslimeen (AIMIM) and attempting to undermine the MLC electoral process. Speaking to newsmen at the BJP State headquarters today, the final day of campaigning for the Hyderabad local authorities constituency MLC elections, he alleged that both the ruling Congress party and the BRS the main opposition in the State assembly, have opted out of the Legislative Council elections (MLC) with the sole aim of aiding AIMIM. MSL 8

**ADD POPE FRANCIS:** His Holiness Pope Francis has died following prolonged illness. He was 88. He had suffered various ailments in his 12 year papacy with severe complications in

recent weeks. Pope Francis is known as the voice for the poor who reshaped the Catholic Church. Pope Francis was one of the oldest popes in the church's history. NSD 4

**PAVILION:** Telangana Zone, a specially curated space within the India Pavilion, was formally inaugurated by Chief Minister Revanth Reddy alongside IT and Industries Minister D Sridhar Babu at the prestigious Osaka Expo in Japan. The Osaka Expo is a globally recognised event held once in five years. Telangana has earned the distinction of being the first Indian state to participate in this prestigious global forum. The pavilion is a celebration of Telangana's rich cultural heritage, rapidly developing industrial landscape, and thriving tourism sector, an official statement said. Chief Minister Revanth Reddy said the Telangana team is in Japan to strengthen historical friendship into long-term partnerships. Chief Minister Reddy said his government offers policy stability, high ease of doing business and world-class infrastructure in a thriving and growing business-friendly ecosystem. Speaking about the strengths of the State, Industries Minister Sridhar Babu said his government offers single-window approvals, customised incentives. PN 13

**RYTHU MAHOTSAV:** The three day Rythu Mahotsavam programme was inaugurated today by Ministers Tummala Nageswara Rao, Jupally Krishna Rao and Uttam Kumar Reddy. The Rythu Mahotsavam, featuring modern agricultural equipment, high-yield crop varieties and livestock breeds among other things, commenced at Giriraj Government Degree College grounds in Nizamabad district. The event showcases over 150 stalls featuring modern agricultural equipment, high-yield crop varieties, livestock breeds, organic farming techniques, and innovative products from agriculture and allied sectors. Speaking on the occasion, Minister Tummala emphasised that Mahotsavam aims to help farmers combine organic methods with modern technology to maximise yields and income with minimal investment. The Minister reaffirmed State's commitment to farmer welfare, noting that 33,000 crore rupees has already been disbursed under the crop loan waiver scheme and Rythu Bharosa funds will soon follow**.(SB)** PTC/MNC 13

**RESULTS:** The results of Telangana Intermediate Public Examination-2025 will be released tomorrow, the Board of Intermediate Examination (BIE) said. The results will be released at the BIE office by Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and Transport Minister Ponnam Prabhakar in the presence of Secretary Krishna Aditya and senior officials. PN 5

**HEADLINES**

1. Prime Minister Narendra Modi said holistic development include clean water to every household, quality education to every child, financial access to every entrepreneur and benefits of digital economy to every village.

2. Chief Minister Revanth Reddy says his government offers policy stability, high ease of doing business and world-class infrastructure in business-friendly ecosystem.

3. Three day Rythu Mahotsav begins in Nizambad today. Agricultural Minister reaffirms State’s commitment to farmer welfare.

4. Thunderstorm accompanied with lightning and gusty winds is likely to occur at isolated places in South Telangana districts including Hyderabad of the State in next 24 hours.